రాగం :
తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి
సంగీతం :
గానం :

# 93. దీపాలు వెలిగించు సాయి

ప॥ దీపాలు వెలిగించు సాయి - హృదయ
తాపాలు తొలగించు మోక్షప్రదాయి ॥దీపాలు॥

చ॥1 ఎక్కడ పుట్టావో - ఎక్కడ పెరిగావో
ఎక్కడనించి మావీటికొచ్చావో
నీ రాక సోకి మా నేల పులకించి
వైకుంఠమే ఇల వెలసెనయ్యా ॥దీపాలు॥

చ॥2 రాముడని పిలవనా - రహీమని కొలవనా
ఏసు నామమున ప్రార్థన చేసినా
అందరి దైవం నీవే సాయి
అందమైనది నీ పథమయ్యా ॥దీపాలు॥

చ॥3 భవ బంధాల చిక్కి - బహు కర్మాల సొక్కి
భోగ భాగ్యముల వలలో చెరపడి
జీవుని వేదన నింగినంటెరా
నీ దరిజేర్చి కావుమయ్యా ॥దీపాలు॥